
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 95 | శనివారం 11 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# కడపలో కరోనాకు అడ్డుకట్ట వేయండి

### కలెక్టర్, డీఎంహెచ్ వోకు ఫోన్లో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశం

### రద్దీ ప్రాంతాల్లో మాస్క్ ధరించడం తప్పనిసరి చేయండి

**(అంకుంశం, అమరావతి, జూలై 11):**



కడప జిల్లాలో కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశించారు. అదే సమయంలో కరోనా నివారణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కొవిడ్ --19 నిబంధనలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబును ఫోన్లో ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడపలో ఎనిమిది కరోనా కేసులు నమోదు కావడమే కాకుండా ఇద్దరు మతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణమే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్ --19 నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. స్థానికుల్లో కరోనా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలు, ఆసుపత్రుల వద్ద మాస్క్ లు వాడకం తప్పనిసరి చేయాలన్నారు. జ్వరం, దగ్గు, ఇతర కోవిడ్ లక్షణాలున్న వారిని గుర్తించి ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. కలెక్టర్ శ్రీధర్, డీఎంహెచ్ వో రవిబాబు మాట్లాడుతూ, ఎనిమిది కరోనా కేసులు మినహా కొత్తగా కేసులు నమోదు కాలేదన్నారు. ప్రస్తుత కరోనా - మిగతా 2లో

# ఘనంగా ఎస్ఎస్జీ వార్షిక క్రీడల పోటీలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్హా

**(అంకుశం, అమరావతి, జూలై 11):**




ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ విభాగంలోని స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ వార్షిక క్రీడల పోటీలు శనివారం ఘనంగా జరిగాయి. మంగళగిరిలోని ఎస్ఎస్ జీ గ్రౌండ్స్ లో నిర్వహించిన ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ చంద్ర లడ్హా, ఐజీ పీహెచ్ డీ రామకృష్ణ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ డైరెక్టర్ ఏ.జగదీష్, ఎస్పీ చెన్నుపాటి భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షిక పోటీల్లో 25 క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హా టగ్ ఆఫ్ వార్ పోటీలను ప్రారంభించారు. క్రీడల పోటీల్లో ఆరు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచిన ఎస్. కమలేంద్రరావు ఈ ఏడాది వార్షిక క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. క్రీడలు శారీరక ధడత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని, టీమ్ స్పిరిట్ ను పెంపొందిస్తాయని ఇంటెలిజెన్స్ చీఫ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో అందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రీడాపోటీలను నిర్వహించేందుకు సహకరించిన ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం అధికారులు, శాప్ చైర్మన్ రవినాయుడు, ఇతర అధికారులకు స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ధన్యవాదాలు తెలియచేసింది.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శస్త్ర చికిత్స

### -- రెండు భుజాలకీ రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్

### -- తొలుత కుడి భుజానికి శస్త్ర చికిత్స



(అంకుశం, అమరావతి, జూలై 11): పదేళ్ల కిందట తగిలిన గాయాలకు తోడు... పోరాట యాత్ర నుంచి గత ఎన్నికల ప్రచారం వరకూ పార్టీ శ్రేణులు, అభిమానులు చేతులుపట్టి లాగడంతో తీవ్రమైన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ కారణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శనివారం ముంబయిలో శస్త్ర చికిత్స చేశారు. ఆయన రెండు భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ తీవ్రంగా ఉన్నాయి. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు-- వీలైనంత త్వరగా శస్త్ర చికిత్స అవసరమని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి తీవ్రత భరించలేని స్థాయిలో ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో కుడి భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం ఆపరేషన్ చేశారు. ముందస్తుగా చేయాల్సిన వైద్య పరీక్షలను శు క్రవారం నిర్వహించారు. శనివారం రోజున నిర్వహించిన ఆపరేషన్ కు మూడున్నర గంటల సమయం పట్టినట్లు వైద్యులు తెలిపారు. మరో భుజానికి రెండు నెలల వ్యవధిలో శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.

# కరోనా వైరస్ మళ్లీ కలకలం

### కడప జిల్లాలో కలవరం

**(అంకుశం, అమరావతి, జూలై 11:**



కరోనా వైరస్ మళ్లీ కలకలం రేపుతోంది. కడప జిల్లాలో పలువురికి కోవిడ్ పాజిటివ్ వచ్చింది. దీంతో 2022 తర్వాత ఏపీలో మళ్లీ కోవిడ్ లక్షణాలు కన్పించడంతో గందరగోళం నెలకొంది. మాసపేట ప్రాంతానికి చెందిన 46 ఏళ్ల వ్యక్తి తీవ్ర శ్వాసకోశ సమస్యలు, దగ్గుతో గత వారం రోజులుగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించాడు. ఆయనకు మద్యపాన అలవాటు ఉండటంతో పాటు ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు డాక్టర్లు పేర్కొన్నారు. ఆంటీబయాటిక్స్ చికిత్స విఫలమైన తర్వాత సీటీ స్కాన్‌లో కోవిడ్ ధవీకరణ అయింది. ఇంతకుముందు జూన్ 28న మరో 60 ఏళ్ల వ్యక్తి (రాజంపేట ప్రాంతం) తిరుపతి ఎస్వీఐఎంఎస్ నుంచి వెల్లూరు సీఎంసీ హాస్పిటల్‌కు తరలించిన సమయంలో మరణించినట్లు సమాచారం. కడపలో ఇప్పటికి ఐదు నుంచి ఎనిమిది కోవిడ్ కేసులు నమోదయ్యాయి. వీరిలో కొందరు ఇంటి నిర్బంధంలో, మరికొందరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, "మహబూబ్ బాషా మరణం కోవిడ్‌తో సంబంధం లేదు. ఆయనకు గుండె, కాలేయ సమస్యలు ఉన్నాయి" అని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు కంటైన్‌మెంట్ చర్యలు చేపట్టారు. ప్రాథమిక, ద్వితీయ సంప్రదింపులను గుర్తించి సాంప్లింగ్ ప్రారంభించారు. నమూనాలను పూణే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించి వేరియంట్ గుర్తింపు కోసం పరీక్షలు జరుపుతున్నారు. ఆమిక్రాన్ సబ్ వేరియంట్ అయ్యే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు.

# మచ్చా దత్త రెడ్డి మెరుపు సెంచరీ

### 15 సిక్సర్లు 9 ఫోర్లు 161 పరుగులు

### అనంతపురం జిల్లా జట్టు ఘనవిజయం

### సీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో

### రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపైసిక్సర్ల వర్షం

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విజయవాడ జులై 11**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలో జరుగుతున్న సీనియర్స్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలలో శనివారం అనంతపురం జిల్లా జట్టు ఘన విజయం సాధించిందిఅనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి విజయనగరంలో ఈరోజుశనివారం జరిగిన మ్యాచ్ రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు అనంతపురం జిల్లా సీనియర్ జట్ల మధ్య పోటీ జరిగింది పోటీల్లో సీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపైమెరుపు సెంచరీ తో పాటు - మిగతా 2లో






# మచ్చా దత్త రెడ్డి మెరుపు సెంచరీ

-మొదటిపేజీ తరువాయి

161 పరుగులు సాధించారు అందులో 15 సిక్సర్లు 9 ఫోర్లు తో అద్భుతంగా రాణించారు మచ్చ దత్తారెడ్డి కేవలం 106 బాల్స్ లో15 సిక్సర్లతోఏడు 9ఫోర్ లతో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు గ్రౌండ్ నలుమూలల ఫోర్లుసిక్సర్ల వర్షం కురిపించారు గ్రౌండ్ నలుమూలల సౌత్ జోన్ బౌలర్లపైవిరుచుకుపడ్డారు టాస్ గెలిచిన అనంతపురం జట్టు మొదట బ్యాటింగ్ ఎన్నుకుంది 50 ఓవర్లలో 417 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది తర్వాత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు కేవలం 323 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోయింది అనంతపురం జిల్లా జట్టు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు పై 94 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని ఆంధ్ర క్రికెట్ సంఘంనార్త్ జోన్ క్రికెట్ అకాడమీ నందు జరుగుతున్న సీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో సౌత్ జోన్ అనంతపురం జిల్లా సీనియర్ జట్టు చెలరేగి ఆడింది సౌత్ జోన్ జట్టు అనంతపురం సీనియర్ జట్ల మధ్య శనివారం మ్యాచ్ ప్రారంభమైంది టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జిల్లా జట్టు సౌత్ జోన్ బౌలర్ల పై విరుచుకుపడ్డారు అనంతపురం జిల్లా జట్టు బ్యాట్స్మెన్లు మచ్చ దత్తారెడ్డి అర్జున్ టెండూల్కర్ 85 పరుగులు సాధించారు మొదటి వికెట్ పార్ట్నర్ షిప్ కి 200 పరుగులు సాధించారు అనంతపురం జిల్లా జట్టు 50 ఓవర్ లో 417 పరుగులభారీ స్కోలు చేసింది అనంతపురం జిల్లా జట్టు బ్యాట్ మెన్ లు మచ్చా దత్త రెడ్డి 161 పరుగులు అర్జున్ టెండూల్కర్ 85 పరుగులు గిరినాథ్ రెడ్డి 74 పరుగులు హనీష్ వీరారెడ్డి 29 పరుగులు మహేంద్ర రెడ్డి 22 పరుగులు సాధించి అనంతపురం జిల్లా జట్టు భారీ స్కోలు చేయడంలో సక్సెస్ అయ్యారు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ బౌలర్లు మాధవ రాయుడు రెండు వికెట్లు వాసు దేవరాజు రెండు వికెట్లు ఆంజనేయులు ఒక వికెట్ పటాన్ షరీఫ్ ఒక వికెట్ తీసుకున్నారు తర్వాత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు 50 ఓవర్లలో 3 23 పరుగులు మాత్రమే చేసి అనంతపురం జిల్లా జట్టు చేతిలో ఓటమిపాలయ్యింది 95 పరుగుల తేడాతో అనంతపురం జిల్లా జట్టు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు పై ఘన విజయం సాధించింది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దత్తారెడ్డి ఎంపికయ్యారు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్మెన్ నిఖిలేశ్వర్ రెడ్డి 38 పరుగులు బ్యాట్స్మెన్లు పృథ్వీరాజ్ 112 పరుగులు ధనుష్ 77 పరుగులు వాసుదేవరాజు 30 పరుగులు సాధించారుఅనంతపురం జిల్లా జట్టు బౌలర్లు మల్లికార్జున రెండు వికెట్లు మహేందర్ రెడ్డి ఒక వికెట్ జయంత్ కృష్ణ ఒక వికెట్ వినయ్ కుమార్ ఒక వికెట్ తీసుకున్నారు సీనియర్స్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలలో అనంతపురం జిల్లా జట్టు మొదటి విజయాన్ని నమోదు చేసింది మరొక మ్యాచ్లో ప్రకాశం జిల్లా జట్టు పై రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు 19 పరుగులు తేడాతో విజయం సాధించింది ఇంకొక మ్యాచ్ లో విశాఖపట్నం జట్టుపై రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు 248 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు బ్యాట్స్మెన్ రాహుల్ డబల్ సెంచరీ సాధించారు ఆంధ్ర సీనియర్స్ ఇంటర్ జోనల్ వన్డే క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 13వ తారీకు తో ముగుస్తుందని రాజ్యసభ సభ్యులుఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారుఅనంతపురం జిల్లా జట్టు తర్వాత మ్యాచ్ ప్రకాశం జిల్లా జట్టుతో 13వ తారీకున ఆడనుంది విజయం సాధించినఅనంతపురం జిల్లా సీనియర్ జట్టును ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు

## తొక్కిసలాట సమయంలో పోలీసులు నాటకం చూశారు

కరూర్ తొక్కిసలాట ఘటనను అడ్డుపెట్టుకుని అప్పటి అధికార పార్టీ ఐవీఖ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించిందని తమిళనాడు సీఎం విజయ్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో కరూర్‌లో పర్యటించకుండా అప్పటి ఐవీఖ ప్రభుత్వం అడ్డుకుందని చెప్పారు. కరూర్ తొక్కిసలాటలో బాధితుల కుటుంబసభ్యలకు సీఎం విజయ్ ప్రభుత్వ ఉద్యోగ నియామకపత్రాలు అందజేశారు. 32 కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను సీఎం ఇచ్చారు. ఈ ఏడాది మే నెలలో తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి కరూర్‌లో పర్యటిస్తున్నారు. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. తొక్కిసలాట ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐవీఖతో పాటు కరూర్ పోలీసులపై విజయ్ విమర్శలు గుప్పించారు. ర్యాలీకి జనం పోటెత్తుతున్నప్పుడు సభను రద్దు చేసే పూర్తి అధికారం పోలీసులకు ఉన్నప్పటికీ, వారు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని విజయ్ మండిపడ్డారు. తాను పోలీసులను పూర్తిగా నమ్మానని, కానీ ఇదంతా ఎవరి ఆదేశాలతో జరిగిన నాటకమో చెప్పాలని ఆయన నిలదీశారు. నల్ల దుస్తులు ధరించి సభకు హాజరైన సీఎం విజయ్ తొక్కిసలాటలో మరణించిన చిన్న పిల్లలు, ఇతర బాధితుల జ్ఞాపకార్థం తమ పార్టీ తరపున ఒక స్మారక చిహ్నాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. కరూర్ తొక్కిసలాట బాధ తన జీవితంలో ఏ విజయమూ చెరపలేదని విజయ్ పేర్కొన్నారు. ఎంతోమంది అమాయక పిల్లలు ఈ ప్రమాదంలో చనిపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు.
"ఒక మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించినా సరే తన జీవితంలో ఎక్కడో ఓ చోట బాధాకరమైన క్షణాలను ఎదుర్కోక తప్పదు. నా రాజకీయ ప్రయాణంలో కరూర్ ఘటన అలాంటిదే. ఆ తొక్కిసలాటలో ఎంతోమంది తల్లులు తమ బిడ్డలను కోల్పోయారు. దీనికి బాధ్యులెవరు? ఆ రోజు ర్యాలీకి రద్దీ ఎక్కువగా ఉందని పోలీసులకు అనిపించినప్పుడు మమ్మల్ని అలర్ట్ చేయాల్సింది. లేదా సమావేశాన్ని రద్దు చేయాల్సింది. వారికి అన్ని హక్కులూ ఉన్నాయి కదా! కానీ, అవేవీ చేయకుండా వారు డ్రామా చూశారు. బహుశా అలా చేయమని వారిపై ఎవరి (నాటి డీఎంకే ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ఒత్తిడైనా ఉండి ఉంటుంది. రద్దీని నియంత్రించగలరని నేను పోలీసులను నమ్మాను. కానీ, నా వల్లే మరణాలు జరిగాయని నాడు నాపై నిందలేశారు. ఘటన తర్వాత నేను పారిపోయానని ప్రత్యర్థులు నాపై బురదజల్లారు. కానీ, నేను పారిపోలేదు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా"

**సీఎం పర్యటనలో భద్రతా వైఫల్యం**

ఇదిలా ఉండగా, సీఎం పర్యటనలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. భారీ సంఖ్యలో ఉన్న మద్దతుదారుల మధ్య ఒక వ్యక్తి బారికేడ్లను దాటుకుని ముఖ్యమంత్రి కాన్వాయ్ వైపు దూసుకెళ్లాడు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, ఆ వ్యక్తి ముఖ్యమంత్రి వాహనాన్ని చేరుకోకముందే అడ్డుకుని అక్కడి నుంచి తరలించారు. ఆ తర్వాత కాన్వాయ్ ఎటువంటి అంతరాయం లేకుండా తన గమ్యస్థానానికి చేరుకుంది. అటు విజయ్ పర్యటన నేపథ్యంలో కరూర్‌లో అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కరూర్ అంతటా భారీగా పోలీసు బలగాల మోహరింపు, ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సభకు హాజరయ్యే వారికోసం ప్రత్యేకంగా ¬= కోడ్ ఆధారిత ప్రవేశ పాస్‌లు జారీ చేశారు. మరోవైపు ఈ పర్యటనపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. సీఎం కరూర్ పర్యటన కేవలం రాజకీయ ప్రేరేపితమని, ఇది ఈ కేసుపై జరుగుతున్న జదీ× విచారణను ప్రభావితం చేస్తుందని ఆరోపిస్తున్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో గతేడాది సెప్టెంబరులో కరూర్ ఘటన జరిగింది. గతేడాది సెప్టెంబర్ 27న ుఎఖ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విజయ్, అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించారు. ఆ మేరకు తాజాగా అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు రెడీ

2030లో కామన్వెల్త్ క్రీడలకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 2036లో భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడానికి తాము తీవ్రంగా శ్రమిస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. ఈ ప్రపంచ స్థాయి ఈవెంట్‌లను నిర్వహించడానికి క్రీడా మౌలిక సదుపాయాలను భారీ స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. చెన్నైలో బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ జరగనుండటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ క్రీడా లీగ్‌కైనా, భారతదేశంలో ఒక ఈవెంట్‌ను నిర్వహించడం విస్తృతమైన గుర్తింపు లభిస్తాయని చెప్పారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మోదీ, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ సందర్శించారు. అనంతరం ఆయన ఈ మేరకు మాట్లాడారు.

**యువ క్రికెటర్లతో ముచ్చటించిన మోదీ**

చరిత్రాత్మక క్రీడా వేదికను సందర్శించిన సందర్భంగా ప్రధాని మోదీ, యువ క్రికెటర్ల జెర్సీలపై సంతకాలు చేశారు. అనంతరం, క్రీడా ప్రతిభావంతులతో ముచ్చటించారు. ఆస్ట్రేలియా అధికారిక చిహ్నమైన "రూబీ ది రూ"తో ఫొటోలు దిగుతూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమానికి క్రికెట్ శోభను మరింత పెంచుతూ, ఆస్ట్రేలియా పురుషుల క్రికెట్ జట్టు దిగ్గజ మాజీ కెప్టెన్ స్టీవ్ వా స్టేడియంలో మోదీని కలిశారు. "వీజ+లోకి అడుగుపెట్టగానే ఏ భారతీయుడికైనా ఒకేసారి రెండు భావోద్వేగాలు కలుగుతాయి. మొదటిది, భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్ ఉత్సాహం. రెండోది, మన రెండు దేశాల్లో క్రికెట్ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని, అది ఒక ఉమ్మడి అభిరుచి అనే వాస్తవం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇక, స్టేడియం పర్యటనకు ముందు ఆస్ట్రేలియా ప్రతిపక్ష నేత అంగస్ టేలర్‌తో మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు నేతలల విస్తృత చర్చలు జరిపారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు బలపడుతున్న తీరు, భవిష్యత్తు అవకాశాలపై తామిద్దరం ఆసక్తికరమైన చర్చలు జరిపినట్లు మోదీ తెలిపారు.

## కడపలో కరోనాకు అడ్డుకట్ట వేయండి

-మొదటిపేజీ తరువాయి

వెరియంట్ వ్యాప్తిపై శాంపిళ్లను పూణే ల్యాబ్ కు పంపామన్నారు. ప్రస్తుతం నమోదైన కరోనా వేగవంతంగా వ్యాప్తి చెందుతుందా... నెమ్మదిగా సోకుతుందా..? అనేది ల్యాబ్ నుంచి వచ్చే రిపోర్టులో వెల్లడవుతుందన్నారు. ఇప్పటికే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని, బ్లీచింగ్ వెదజల్లామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కరోనా నమోదైన కుటుంబాల్లో సభ్యులకు కూడా తక్షణమే పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ నమోదయితే వారిని కూడా ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. నెగిటివ్ వస్తే... కొద్ది రోజుల పాటు వారి ఇళ్లల్లోనే ఐసోలేషన్ లో ఉంచాలని తెలిపారు. మరో మరణం సంభవించకుండా, ప్రస్తుతం ఐసోలేషన్ వార్డులో ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మేరకు కోవిడ్--19 టీకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ను, డీఎంహెచ్ వో రవిబాబుకు మంత్రి సవిత ఫోన్లో స్పష్టంచేశారు.

## ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రుల బృందం భేటీ

**-- ప్రభుత్వం ముందు 23 డిమాండ్లు**

**-- ఈనెల 21న మరో సారి సమావేశం**





**(అంకుశం, అమరావతి, జూలై 11):** ఏపీ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి నేతృత్వంలోని మంత్రుల బృందం సమావేశమైంది. ఈసమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగ సంఘం నేతలు బొప్పరాజు వెంకటేశ్వర్లు సహా ఇతర నేతలతో మంత్రులు ప్రాథమికంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మొత్తం 23 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రివర్యులకు సమర్పించారు. వాటిని సానుకూల దక్పథంతో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఈనెల 21వ తేదీన మరోసారి సచివాలయంలో అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రులు ప్రకటించారు. సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపెద్రాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, కోశాధికారి ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మసర్తి నాగేశ్వరరావు, స్టేట్ కో--చైర్మన్లు పి.ఎస్.ఎస్.ఎన్.పి.శాస్త్రి,స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లాంగ్వేజ్ పండిట్స్ అసోసియేషన్ జి.శివానందరెడ్డి, క్లాస్ జీ౧ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మల్లేశ్వరరావు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.కిషోర్ కుమార్, ప్రచార కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస రావు,ఉమెన్ కమిటీ రాష్ట్ర చైర్‌పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి,ఉద్యమ కమిటీ నాలుగు జోన్ల చైర్మన్లు సత్తి నాగేశ్వరరెడ్డి, బత్తిన రామకష్ణ, సి.హెచ్.సురేష్‌బాబు, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్,రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు సంపత్,స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల ఆర్లయ్య,ఉమెన్ కమిటీ రాష్ట్ర అసోసియట్ ఛైర్పర్సన్ సైకం శివకుమార్ రెడ్డి, కోశాధికారి వి.ఎస్.సాయి లక్ష్మీ,కాపిటల్ యూనిట్ చైర్మన్ పి.రవి ప్రసాద్, ఉమెన్ కమిటీ ఛైర్పర్సన్ ఎన్.సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కపోతతో అల్లాడుతున్న బ్రిటన్

యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఎండలు మండిపోతున్న వేళ, చల్లదనం కోసం చూస్తున్న ప్రజలే లక్ష్యంగా ఓ భారీ ఆన్‌లైన్ మోసం వెలుగులోకి వచ్చింది. "నాసా మాజీ ఇంజనీర్లు రూపొందించారు", "కేవలం 90 సెకన్లలో గదిని చల్లబరుస్తుంది" వంటి ఆకర్షణీయమైన ప్రకటనలతో ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పోర్టబుల్ ఎయిర్ కండీషనర్ల (ఏసీ) అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, ఇదంతా ఓ పెద్ద స్కామ్ అని తేలింది. ఈ వ్యవహారంపై బీబీసీ ప్రచురించిన కథనం ప్రకారం, ఈ పరికరాలు ఏసీలు కావని, కేవలం సాధారణ ఫ్యాన్లు మాత్రమేనని స్పష్టమైంది. ఈ మోసపూరిత ప్రకటనల్లో, చిన్నగా ఉండే ఈ పరికరాలను శక్తివంతమైన ఏసీలుగా చిత్రీకరిస్తున్నారు. సుమారు 70 నుంచి 120 పౌండ్లు (దాదాపు రూ. 7,000 నుంచి రూ. 12,000) ధర పలికే ఈ పరికరాలకు నాసా టెక్నాలజీని జోడించి ప్రచారం చేస్తున్నారు. ప్రత్యేకమైన కూలింగ్ క్యాట్రిడ్జ్‌లు, తక్కువ విద్యుత్ వినియోగం వంటి ఫీచర్లతో వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీటిని అత్యాధునికంగా చూపించేందుకు, రాగి తీగలు, మెటల్ బాక్సులతో ఉన్నట్టుగా కృత్రిమ మేధ (ఏఐ)తో సృష్టించిన ఫోటోలను వాడుతున్నారు. వాస్తవానికి, ఇవి ఏసీలు కానే కావు. వీటిని "స్వాంప్ కూలర్లు" అని పిలిచే సాధారణ ఎవాపరేటివ్ కూలర్లుగా నిపుణులు తేల్చారు. అంటే, ఒక ఫ్యాన్‌కు తడి అట్ట లేదా స్పాంజ్ లాంటిదాన్ని అమర్చి, దాని ద్వారా గాలిని బయటకు పంపే పరికరాలు. అసలైన ఏసీలలో గదిలోని వేడిని బయటకు పంపేందుకు కంప్రెసర్, ఎగ్జాస్ట్ పైపు ఉంటాయి. కానీ, ఈ

## "సేవ్ ఎర్త్ -- రిడ్యూస్ ప్లాస్టిక్" ర్యాలీ.




**అంకుశం న్యూస్ ధర్మవరం; జూలై 11** ;పట్టణంలోని కాలేజ్ సర్కిల్ వద్ద గొట్లూరు నైరా ఎరుడైట్ ఈ.ఎం. స్కూల్ ఆధ్వర్యంలో "సేవ్ ఎర్త్ -- రిడ్యూస్ ప్లాస్టిక్" అనే అంశంపై విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి శ్వేత మాట్లాడుతూ సేవ్ ఎర్త్ -- రిడ్యూస్ ప్లాస్టిక్' (భూమిని కాపాడండి - ప్లాస్టిక్ తగ్గించండి) నినాదంతో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు భారతదేశంలో అనేక అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక పర్యావరణ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయి అని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగం చేసుకోవడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో గల నైరా ఎరుడైట్ ఈ.ఎం. స్కూల్ విద్యార్థులు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా కాటన్, జూట్ సంచులను వస్తువులను వాడాలని తెలిపారు. విద్యార్థుల ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించే దిశగా కాలేజ్ సర్కిల్ వద్ద నుండి కళాజ్యోతి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీనగర్ వరకు ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, "రైతే రాజు" అనే సందేశాలను ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది బిల్లే రవిని ఎంపిక పట్ల బిజెపి నాయకులు హర్షం.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 11** ధర్మవరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్గా అడ్వకేట్ బిల్లే రవిను ఎంపిక పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి కార్యాలయంలో రవిని ఘనంగా సన్మానించారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇవ్వడం బిజెపి పార్టీ ప్రత్యేకత అని తెలిపారు. న్యాయవాది బిలే రవి అంచలంచెలుగా ఎదిగి నేడు ఈ స్టేజికి రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అంతేకాకుండా బీజేపీ పార్టీ బలోపేతానికి విశేషంగా సేవలు అందించడం పట్ల వారు కొనియాడారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ప్రోత్సాహంతో ఈ బాధ్యత దక్కడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీకి సంబంధించిన న్యాయపరమైన అంశాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి చట్టబద్ధంగా కృషి చేస్తారని పూర్తి విశ్వాసం ఉంది అని తెలిపారు. బిల్లే రవి మాట్లాడుతూ తనపై విశ్వాసము ఉంచి ఈ బాధ్యతల అప్పగించిన మంత్రికి పార్టీ నాయకత్వానికి బిజెపి కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నగేష్ జగ్గా నాగరత్నమ్మ అనిల్, నబి రసూల్, గుండా పుల్లయ్య, జింక ప్రవీణ్ కుమార్, రోషన్ జమీర్ తదితరులు పాల్గొని బిల్లే రవికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

ఓటర్ల సందేహాలను నివృత్తి చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

ఫోన్-ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి జూలై 11:** శ్రీ సత్య సాయి జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే తమ లక్ష్యం అని అందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూూ=) ప్రక్రియపై ఓటర్లలో ఉన్న పలు అపోహలు, సందేహాలను నివృత్తి చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం కలెక్టరేట్లో నిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో నేరుగా పాల్గొని ఓటర్లతో మాట్లాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన ఈ ఫోన్-ఇన్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఓటర్ల నుండి విశేష స్పందన లభించింది. శనివారం ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకు జరిగిన ఈ లైవ్ కార్యక్రమంలో ఓటర్లు ఫోన్ ద్వారా అడిగిన పలు సాంకేతిక, సాధారణ ప్రశ్నలకు కలెక్టర్ గారు సున్నితంగా, వివరంగా సమాధానాలు ఇచ్చారు.

**ఫోన్-ఇన్‌లో వ్యక్తమైన ముఖ్యమైన సందేహాలు**

**- కలెక్టర్ గారి సమాధానాలు...**

ప్రశ్న... ఎన్యూమరేషన్ పత్రాల్లో వివరాలు నమోదు చేసి తిరిగి అందించడంలో తలెత్తుతున్న ఇబ్బందులు, ఫారాలను ఎలా నింపాలి? ఏ వివరాలు అందించాలి.

కలెక్టర్ గారి వివరణ... ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసే విధానాన్ని, అందులో పొందుపరచాల్సిన స్పష్టమైన వివరాలపై ఓటర్లకు అవగాహన కల్పించారుఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశం. ఓటర్లు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా, తమకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకుని ఓటర్ల జాబితాలో పేర్లను సరిచూసుకోవాలి."

## క్రికెట్ బుక్కీలు, గ్రావెల్ దొంగలా మాకు నీతులు చెప్పేది?

# అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే





**వైయస్ఆర్‌సీపీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి**

**అధికార గర్వంతో విర్రవీగితే కుదరదు.. 2029లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయం**

**హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం**

**రైతులకు ఎరువులు లేవు, మహిళలకు సంక్షేమం లేదు: కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం**

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై:** అనపర్తి మండలం పీరా రామచంద్రాపురం గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు, రైతులకు జరిగిన మేలు ఏమీ లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో పీరా రామచంద్రపురం గ్రామంలో సుమారు 210 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు 1 కోటి 30 లక్షల రూపాయలతో హైస్కూల్ ను అభివృద్ధి చేశామని, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. కానీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కేవలం మైకుల ముందు సొల్లు కబుర్లు చెబుతున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీలకు పెన్షన్లు ఇస్తామని, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తామని చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించారని, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వాక్రా మహిళలకు గతంలో ఉన్న రుణమాఫీ పథకాన్ని అటకెక్కించి, ఇప్పుడు వడ్డీలతో వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని, కనీసం రైతులకు కావలసిన యూరియా, డీఏపీ వంటి ఎరువులను కూడా సప్లై చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు పెరిగిపోయి, గిట్టుబాటు ధర లేక కౌలుదారులు సైతం వ్యవసాయాన్ని వదిలిపెట్టే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో గ్రామానికి చెందిన కూటమి నాయకుడిపై సూర్యనారాయణ రెడ్డి గారు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలోకి రాగానే కొందరు నేతలు తమ స్థాయిని మర్చిపోయి ప్రవర్తిస్తున్నారని, పర్మిషన్లు లేకుండా గ్రావెల్‌ను దొంగతనంగా తోలేస్తున్నారని ఆరోపించారు. యువతను తప్పుదోవ పట్టిస్తూ క్రికెట్ బెట్టింగులు నిర్వహించే వ్యక్తులు ఈ రోజు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ కార్యకర్తలను, నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ అధికార గర్వం ఎల్లకాలం సాగదని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2029లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక, ఇప్పుడు తప్పులు చేస్తున్న ప్రతి ఒక్కరి నుంచి వడ్డీతో సహా వసూలు చేస్తామని, అప్పుడు పారిపోయినా సరే వెతికి పట్టుకుని మరీ లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని, ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి పార్టీపై నిబద్ధతతో తరలివచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ, అలాగే గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న గ్రామ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణ రెడ్డి బ్రదర్స్, కోనాల సాయిరామారెడ్డిల ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో గ్రామాన్ని అభివృద్ధి దిశగా మరింత ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, కోనాల వెంకట సాయిరామా రెడ్డి, తమలంపూడి సత్యనారాయణ రెడ్డి, సబ్బెళ్ళ నాగిరెడ్డి, గండి వసంతరావు (నాని), అనదాసు సాయిరాం, సత్తి వెంకటరెడ్డి, సత్తి సూరారెడ్డి, వల్లభశెట్టి రామ సతీష్, కర్రి సర్రెడ్డి, మల్లిడి బుజ్జి, మల్లిడి మహేంద్ర రెడ్డి, మల్లిడి రఘురామారెడ్డి, చిట్టిబాబు, సత్తి వెంకట రామారెడ్డి, తమలంపూడి రాజేందర్ రెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి ( జగన్), నల్లమిల్లి వెంకటరెడ్డి(విశ్వనాథం గారి శీను), చిర్ల బసిరెడ్డి, తాడి సుధాకర్ రెడ్డి, తాడి సీతారామరెడ్డి, కోనాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (నాని), పడాల దొర రెడ్డి, నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి, నల్లమిల్లి వీరెడ్డి, నల్లమిల్లి సత్తిరెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి, పడాల వీరెడ్డి, కొవ్వూరి కృష్ణారెడ్డి, చిర్ల సత్యనారాయణ రెడ్డి (అన్నవరం), కొవ్వూరి కనక చంద్రారెడ్డి, తమలంపూడి శ్రీధర్ రెడ్డి, నల్లమిల్లి అనిల్ రెడ్డి, నల్లమిల్లి పెద్ద వెంకటరెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి (వీరెడ్డి కాపు), నల్లమిల్లి వినయ్ కుమార్ రెడ్డి, తమలంపూడి సత్యనారాయణ రెడ్డి (బన్నీ), నల్లమిల్లి సాయిరామారెడ్డి(దమయంతి సాయి), నల్లమిల్లి వెంకటరెడ్డి (చిన్న), కులకుర్తి గంగరాజు, తేతలి శివకృష్ణారెడ్డి, నల్లమిల్లి ఆదిరెడ్డి, నల్లమిల్లి తాతారెడ్డి, ఖ+=, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**జిల్లాలో 18,258 మెట్రిక్ టన్నుల యూరియా 4,794 మెట్రిక్ టన్నుల డిఏపి అందుబాటులో ఉంది**

**రైతులు ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ ధర పెట్టి యూరియా కొనాల్సిన అవసరం లేదు..**

**ప్రెస్ మీట్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..**



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 11 :** అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం జిల్లాలో యూరియా పంపిణీ మరియు ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ సౌకర్యాలపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.లిఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విజయనగరం మరియు శ్రీకాకుళం, కొన్ని జిల్లాల్లో గత కొద్ది కాలం క్రితం జరిగిన సంఘటనల నేపథ్యంలో యూరియాకి సంబంధించి కొన్ని ప్రతికూల వార్తా కథనాలు రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో యూరియా పంపిణీ ఎలా చేస్తున్నామన్నది ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రెస్ మీట్ నిర్వహించామన్నారు. జూన్ 8 నుంచి మన రాష్ట్రంలో ఫర్టిలైజర్స్, యూరియా, డిఏపి పంపిణీ అన్నది ఏపీఎఎంఎస్ (ఊూాామీా) యాప్ ద్వారా చేపట్టడం జరుగుతోందన్నారు. గతంలో మాన్యువల్‌గా జరుగుతున్న ఈ పంపిణీ ప్రక్రియను, ఇప్పుడు యాప్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల పంపిణీ వ్యవస్థలో మరింత సమర్థత, పారదర్శకత తీసుకురావడానికి వీలవుతుందన్నారు. ఈ ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ నుండి ఈ సరికొత్త యాప్ ఆధారిత విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఏదైనా ఒక పంట వేస్తున్నప్పుడు, ఆ పంట ఎలాంటిది, ఎన్ని ఎకరాల్లో వేస్తున్నారు అన్నదాన్ని బట్టి అదే యాప్ ఎన్ని బస్తాలు ఎరువులు వేయాలన్నది చెప్తుందని, దాన్ని బట్టి రైతులు ఎక్కువ యూరియా మందులు ఉపయోగించుకుండా, సమర్థవంతమైన యూరియా పంపిణీ చేయడం కోసమని ఈ పద్ధతి చాలా ఉపయోగపడుతూ ఉంటుందన్నారు. గత నెల నుంచి మన రాష్ట్రంలో, మన జిల్లాలో ఈ పద్ధతి ద్వారానే ప్రతి ఒక్కరికి, ప్రతి రైతుకి కూడా పంపిణీ చేయడం మొదలు పెట్టామన్నారు. యాప్ మొదలుపెట్టినప్పటి నుంచి క్షేత్రస్థాయి వరకు వ్యవసాయ శాఖ ద్వారా శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై రిటైలర్స్ కు కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ పద్ధతిలో ప్రతి ఒక్క రీటైలర్ ఆర్ఎస్కే (=ాఖ) దగ్గర నుంచి ప్యాక్స్ (ూాజూ), ఆ తర్వాత డీసీఎంఎస్ ఇలా ప్రతి ఒక్కరూ ఎవరైతే రీటైలర్స్ ఉంటారో, లైసెన్స్ రీటైలర్స్ ఉంటారో, ప్రతి ఒక్కరిని కూడా మనం ఈ యాప్ లోకి ఎన్రోల్ చేసుకుంటూ దాని తర్వాత ముందుకు వెళ్ళడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు మొత్తం జిల్లాలో ఉన్న 3,91,215 మంది రైతులకు సంబంధించి 90 శాతం రైతులు ఈ సిస్టంలో భాగస్వామ్యం అవ్వడం జరిగిందని తెలిపారు. మిగిలిన 10 శాతం మంది ఎవరైతే ఉన్నారో వాళ్లు కూడా వచ్చే వారం, పది రోజుల్లోపు ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. యూరియా నిల్వలకు సంబంధించి ప్రస్తుతం జిల్లాలో 18,258 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, 4,794 మెట్రిక్ టన్నుల డిఏపి అందుబాటులో ఉందన్నారు. జూలై నెలకు సంబంధించి యూరియా 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, జిల్లాలో ప్రస్తుతం 18,258 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అవసరమైన మేరకు యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందన్నారు. దీనికి సంబంధించి సీఎంఓ నుంచి ఒక ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వడం జరిగిందని, దాంట్లో చూసుకుంటే ఓవరాల్‌గా స్టేట్ యావరేజ్ కంటే మన జిల్లా పనితీరు అన్ని కేటగిరీలో చాలా పరిపూర్ణంగా ముందుకెళ్తోందని, ఎటువంటి సమస్యలు లేవని, రైతులు ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ ధరకు పెట్టి కొనాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా అపోహలు ఉన్నా లేదా ఎవరైనా రిటైలర్ నానో యూరియా కొంటేనే యూరియా అమ్ముతాము అని కొంచెం ఒత్తిడి చేస్తున్నా, సంబంధిత ఆర్ఎస్కే అసిస్టెంట్ కి మీరు ఫిర్యాదు చేయొచ్చని, వారిపైన కేసులు నమోదు చేస్తామన్నారు. దీనిపైన రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, అగ్రి ఎడి రాకేష్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాస రచన పోటీ లో విజేతలు

## ధర్మవరం వివేకానంద విద్యార్థినిలు

**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 11**




నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ధర్మవరం శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు నాగవల్లి, అమృతసాయి మరియు డ్రాయింగ్ పోటీలలో భావన మరియు జయలక్ష్మి ప్రథమ మరియు ద్వితీయ స్థానాలను సాధించి శుక్రవారం నాడు గౌరవ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మరియు గౌరవ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గార్ల చేతుల మీదుగా మెమెంటో మరియు ధృవ పత్రాలను అందుకున్నారు అని కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాలలోనూ రాణిస్తుండటం వారి ప్రతిభకు అద్దం పడుతున్నది అని, విద్యార్థులకు ప్రతి విషయంలోనూ తమ కళాశాల సహకారం ఎల్లవేళలా అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం బహుమతి సాధించిన విద్యార్థులకు కళాశాలలో అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్, అకడమిక్ ఇంచార్జి కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ పై కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయాలి..

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..**



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 11 :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నేపథ్యంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈనెల 11, 12వ తేదీలలో ఎస్ఐఆర్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతోండగా, ప్రత్యేక డ్రైవ్ కోసం ఎన్ని శాఖల సిబ్బందిని కేటాయించడం జరిగింది, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరవ్వడం జరిగిందనే వివరాలను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎస్ఐఆర్ లో సిబ్బంది హాజరుకు సంబంధించి నిరంతరం మానిటర్ చేయడం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఓటును కాపాడుకోవడం మన బాధ్యత"

**జి సురేష్ కుమార్ చైర్మన్ క్యాప్కో**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి జులై 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (స్ ఐ ఆర్ ) కార్యక్రమం కొనసాగుతోంది. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ)కు అందజేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) చైర్మన్ జి. సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జూలై 14 తేదీ ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సమర్పణకు చివరి తేదీగా నిర్ణయించబడిన నేపథ్యంలో, ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని, ప్రతి పౌరుడు తన ఓటును సంరక్షించుకోవడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలోని ప్రతి అర్హుడైన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా ప్రభుత్వం ప్రజలకు మరింత అవకాశం కల్పించే ఉద్దేశంతో ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సమర్పణ గడువును పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు సంబంధిత ఎన్నికల అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సురేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేద్దాం: యువనేత మనోజ్ రెడ్డి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 11:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ధవలేశ్వరం వస్తున్న సందర్భంగా ఈపర్యటన విజయవంతం చేయాలని టీడీపీ యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి కోరారు. అనపర్తి మండలం రామవరంలో కూటమి నాయకులతో ఆయన శనివారం నిర్వహించిన సమావేశం మాట్లాడుతూ...సుమారు రూ.150 కోట్ల వ్యయంతో ఆధునికీకరణ చేపడుతున్న ధవలేశ్వరం బ్యారేజ్ పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్న చంద్రబాబు పర్యటన విజయవంతం చేసేందుకు నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున రైతులు, కూటమి నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తూర్పు డెల్టా వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపి శేషారత్నం, అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త ఆర్ నాగు,జిత్తుగ సూర్యకుమారి మరికొందరు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలపై అవగాహన.. ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 11** ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలపై పట్టణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో యువత తక్కువగా ఉండడం కారణంగా కాన్పు కాన్పుకు మధ్య ఎడమ ఆరోగ్యకరమైన ఆనందకరమైన కుటుంబానికి ఆధారం అని ప్రజలలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కుటుంబ నియంత్రణ, మాతా శిశు ఆరోగ్యం, మహిళల సాధికారత, బాలికల విద్య, బాధ్యతాయుతమైన తల్లిదండ్రుల దృఢత్వం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ పుష్పలత డాక్టర్ సురేష్ నాయక్ డాక్టర్ శ్రావణి డాక్టర్ శ్వేత డాక్టర్ జయంత్ డాక్టర్ లక్ష్మీ లత ఏఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలు మలేరియా ఎస్ యు ఓ.జయరాం నాయక్, మలేరియా అసిస్టెంట్లు, జీవోలు, ఎం ఓఅసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ర్యాగింగ్, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగాఉండాలి- సిఐదొరరాజు

**విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించిన రూరల్ సీఐ దొరరాజు**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 11:** విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ర్యాగింగ్, మాదక ద్రవ్యాల వంటి సామాజిక దురాచారాలకు దూరంగా ఉండాలని మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు పిలుపునిచ్చారు. మండపేట రూరల్ సర్కిల్ పరిధిలోని ద్వారపూడి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో శుక్రవారం మండపేట రూరల్ సీఐ పి. దొరరాజు, రూరల్ ఎస్ఐ వి. కిశోర్ ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక అవగాహనతో పాటు మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే తీవ్రమైన చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక, సామాజికంగా కలిగే దుష్పరిణామాలను వివరించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు విద్యపైనే పూర్తి దృష్టి సారించి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజానికి ఆదర్శంగా నిలిచే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ర్యాగింగ్, మాదక ద్రవ్యాలు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జె. ప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్ వంశీ, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

